NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక — మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు — సోమవారం 16-12-2024





## శాఖ గ్రంథాలయం దోర్నాల నందు ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి



పెద్ద దోర్నాల నీలగిరి వార్త డిసెంబర్ 15.

మండల కేంద్రమైన పెద్ద దోర్నాలోని శాఖ గ్రంథాలయం దోర్నాల నందు అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి ఆదివారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా పెద్ద దోర్నాల మేజర్ పంచాయతీ కార్యదర్శి ఎన్. శివ కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం తెలుగువారి కోసం అమర నిరాహార దీక్షతో ప్రాణ త్యాగం చేసిన స్వర్గీయ పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించామన్నారు. గ్రంథ పాలకుడు డి. వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూపొట్టి శ్రీరాములుతెలుగు రాష్ట్ర ప్రజల వరకు ప్రాణ త్యాగం చేసిన మహానీయుడు పొట్టి శ్రీరాములు అన్నారు. ఆయన చేసిన సేవలు మరపు రానివ్వని అన్నారు. ఈ కార్యక్రమంలోప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దోర్నాల టౌన్ ఆండ్ రూలర్ క్రీస్తు సంఘముల అసోసియేషన్ అధ్యక్షులు, డైరెక్టర్‌గా చాట్ల గంగయ్య ఎన్నిక





పెద్ద దోర్నాల నీలగిరి వార్త డిసెంబర్ 15.

మండల కేంద్రమైన పెద్ద దోర్నాల్లో కీర్తి సంఘముల కార్యవర్గ నూతన కమిటీఎన్నిక జరిగింది.దోర్నాల టౌన్ఆండ్ రూరల్ క్రీస్తు సంఘం లఅసోసియేషన్ అధ్యక్షుడు, డైరెక్టర్ గా చాట్ల. గంగయ్య ఎన్నిక అయ్యారు.దోర్నాల్లోనీ భారత్ పెట్రోల్ బంకు సమీపంలో ఉన్న క్రీస్తు సంఘం భవనము నందు దోర్నాల టౌన్ కీస్ సంఘముల అసోసియేషన్ కార్యవర్గ ఎన్నిక ఆదివారం జరిగింది. గౌరవ అధ్యక్షులు చాట్ల. ఇర్మియా, అధ్యక్షులు చాట్ల. గంగయ్య,ఉపాధ్యక్షులు బేతం. యోహాన్, సెక్రెటరీ చాట్ల. రాజు, జాయింట్ సెక్రెటరీ.సీనియర్ సేవకులు పులుకూరి. దానియేలు, కోశాధికారి చిలక. కోటయ్య,పెద్దలు పులుకూరి. యోహాను,ఒంగోలు. ప్రకాష్ రావు, రికార్డ్ రైటర్ చావుడి. శంకరయ్య,మరియు కొంతమందిని సలహాదారులు, ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్స్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్భంగా అధ్యక్షుడిగా ఎన్నికైన చాట్ల. గంగయ్య మాట్లాడుతూ క్రిస్టమస్ పండుగ సందర్భంగా సేవకులకు,మహిళా సేవకులకు, నూతన వస్త్రములు బహుకరించామన్నారు. కావున ప్రతి ఒక్కరు దేవుని నమ్ముకుని ప్రార్థన చేయాలని కోరారు. కార్యక్రమంలో సేవకులు, సేవకురాన్లు, ప్రజలు తదితరులు, పాల్గొన్నారు.

## వై చెర్లోపల్లి గ్రామము, మోట్లు వద్ద శ్రీ కాశి నాయన 29వ ఆరాధన మహోత్సవము





పెద్ద దోర్నాల నీలగిరి వార్త డిసెంబర్ 15.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, వై. చెర్లోపల్లి గ్రామము, మోట్ల వద్ద శ్రీ మాత అన్నపూర్ణేశ్వరి దేవి, శ్రీకాశి నాయన నిత్య అన్నదాన ఆశ్రమం లో29 వ కాశి నాయన ఆరాధన మహోత్సవము ఆదివారం ఘనంగా జరిగింది. ఆదివారం ఉదయం 6 గంటలకు గణపతి పూజ, పున్నావాచనము, ఉదయం 7 గంటలకు పతాక ఆవిష్కరణ, ఎనిమిది గంటలకు లక్ష్మీ గణపతి హోమము,శ్రీ సుదర్శన హోమము, అన్నపూర్ణ హోమము, రుద్ర హోమము ల వద్ద స్థానికవరం గ్రామస్తులు వెన్న.కాశిరెడ్డి దంపతులు కూర్చుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జయాధులు, పూర్ణాహుతి,కార్యక్రమాలు ఆలయ పూజారి సుధాకర్ ఆధ్వర్యంలో ఐదు మంది వేద పురోహితులతో వేదమంత్రాలతో ఘనంగా హోమాలు పూజలు నిర్వహించారు. కాశి నాయన నిత్య అన్నదాన ఆశ్రమంలో ఆదివారం ఉదయం 10 గంటల నుండి అన్నదాన కార్యక్రమం జరిగినది. సాయంత్రము వై చర్లపల్లి గ్రామంలో కాశి నాయన స్వామి ఉత్సవము డబ్బులతో, తాళ మేళాలతో, తారా సువ్వలు కాల్చుకుంటూ ఆర్కెస్ట్రా మధ్యలో రంగురంగుల విద్యుత్ దీపాలంకరణలతో అంగరంగ వైభవంగా గ్రామోత్సవము ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బట్టు. శివారెడ్డి, వైస్ చైర్మన్, అల్లు. రామకోటిరెడ్డి, వెన్న.లక్ష్మిరెడ్డి, గంటవాని పల్లె సర్పంచ్, ఎక్కంటి. వెంకటేశ్వర రెడ్డి, దొండేటి. వెంకటేశ్వర రెడ్డి రామకృష్ణారెడ్డి, దొండేటి. లింగారెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. చుట్టుపక్క గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో "దర్శి"లో ఘనంగా సెమిక్రిస్మస్ వేడుకలు

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న "కైపు వెంకటకృష్ణారెడ్డి" వక్తలుగా పాస్టర్ పాల్ వెంకటేశ్వర్లు,బ్రదర్ నరేంద్ర,పాస్టర్ రాజు

బ్యూరో ఇంచార్జ్(కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) : నీలగిరి వార్త

ఆదివారం నాడు దర్శి పట్టణంలో గల శివాజీ నగర్‌లోని క్రీస్తు మార్గం మినిస్ట్రీస్ చర్చిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ అసంఘటిత కార్మికులు మరియు ఉద్యోగుల విభాగపు రాష్ట్ర అధ్యక్షులు" కైపు వెంకటకృష్ణారెడ్డి " నేతృత్వంలో సెమీ క్రిస్మస్ కార్యక్రమం ఎంతో ఉత్సాహంగా ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా " కైపు వెంకటకృష్ణారెడ్డి "మాట్లాడుతూ క్రీస్తు జననం జీవితంలోని విలువలను ప్రజలతో పంచుకుంటూ,ప్రేమ,శాంతి,మరియు సహనంతో జీవించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాన్నికీ " కైపు వెంకటకృష్ణారెడ్డి " స్వయంగా "కేక్ కటింగ్" ఏర్పాటు,అనంతరం పాల్గొన్నటువంటి 150 మందికి పైగా క్రైస్తవ సోదరులందరికి" విందు "కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి





కాంగ్రెస్ పార్టీ నాయకులు రామిరెడ్డి,సురేష్,దానియేలు,చెన్న రెడ్డి, జనార్ధన్,ప్రసాద్,సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘన నివాళులర్పించిన నాయకులు, ఆర్యవైశ్యులు



పెద్ద దోర్నాల నీలగిరి వార్త డిసెంబర్ 15.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, దోర్నాల్లోని శ్రీశైలం వెళ్లే రహదారి డివైడర్ పై వెలసిన పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకొని మాజీ మండల ఉపాధ్యక్షుడు ఎక్కంటి. వెంకటేశ్వర్ రెడ్డి, మొగిలి. గుప్తా ల ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు, మహాత్మా గాంధీజీ లవిగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా ఆది వారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎక్కంటి. వెం కటేశ్వర్ రెడ్డి, మొగిలి. గుప్తా, జి. గాలే నాయక్,




రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు, మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబర్ 15వ తేదీన అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని జరుపుకుంటున్నామన్నారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర%శ% కోసం తెలుగు వారికోసం అమరణ నిరాహార దీక్షతో ప్రాణ త్యాగం చేసి మనకు ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. మహాత్మా గాంధీజీ బోధించిన సత్యము, అహింస, ఆశయాల కోసం జీవితాంతం కృషి చేసిన మహానీయులని అన్నారు గాంధీజీ వెంట పయనించి, స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని1930 లో ఉప్పు సత్యాగ్రహము లో పాల్గొని జైలు శిక్ష అనుభవించారని అన్నారు. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని మూడుసార్లు జైలు శిక్ష అనుభవించారని కొనియాడారు. 1952 డిసెంబర్ 15 వ అర్ధరాత్రి పొట్టి శ్రీరాములు ప్రత్యేక ఆంధ్ర సాధన అమరులయ్యారనిఅన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు, ఎక్కంటి. వెంకటేశ్వర రెడ్డి, మొగిలి. గుప్తా, జి. గాలె నాయక్, గుండారెడ్డి.. రమణారెడ్డి, పల్ల. మల్లికార్జున, ఎక్కంటి. మల్లారెడ్డి,దొండేటి. కృష్ణారెడ్డి, చింతల అగ్రహారం సర్పంచ్ కోటిలింగం, కాశి రాములు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## స్వీయ విగ్రహాన్ని ఆవిష్కరించుకున్న ఆదర్శ రైతు..

నీలాగిరివార్త ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్,15

ఆయనో రైతు.. తాను పుట్టి పెరిగిన హైదరాబాద్ లోనే కాక అమెరికా లాంటి అగ్రరాజ్యంలో వేల ఎకరాల్లో వ్యవసాయం చేసి ఎందరో రైతులకు ఆదర్శంగా నిలిచారు.వృద్ధాప్యం మీద పడటంతో తన విగ్రహాన్ని స్వయంగా ఆవిష్కరించుకొని వార్తల్లో వ్యక్తిగా నిలిచారు. ఆయనే కళ్లెం నరసింహారెడ్డి... ఆదివారం హైదరాబాద్ మొయినాబాద్ లో జరిగిన ఈ విగ్రహావిష్కరణ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

హైదరాబాదులోని కొయ్యడ గ్రామంలో 1937 దసరా రోజున కళ్లెం రాజిరెడ్డి పెంటమ్మ దంపతులకు జన్మించారు కళ్ళెం నరసింహారెడ్డి..చిన్నతనం నుండి వ్యవసాయంపై సహజంగానే ఆసక్తి పెంచుకున్న ఆయన అప్పట్లోనే ఆధునిక పద్ధతులలో వ్యవసాయం చేయడమే కాకుండా 1975లో అమెరికా వెళ్లారు.. అక్కడ కూడా దాదాపుగా 30 ఏళ్లపాటు వేరు,వేరు రాష్ట్రాల్లోని ఐదు వేల ఎకరాల్లో వ్యవసాయం చేసి స్థానికుల దృష్టిని ఆకర్షించారు.అక్కడి ప్రభుత్వ నుండి పలు ప్రశంసలు పొందారు. ఇక 2005లో స్వదేశానికి తిరిగి వచ్చిన తర్వాత తన పేరిట చిలుకూరు బాలాజీ సన్నిధిలో విశాల వ్యవసాయ క్షేత్రం ఏర్పాటుచేశారు. పలు సాంస్కృతిక సంఘాలకు తోడ్పాటు అందిస్తూ వచ్చారు. వయసు మీద పడటంతో తన



గుర్తుగా ఉండాలని స్వయంగా విగ్రహాన్ని తయారు చేయించుకుని తనక్షేత్రంలోనే ఆవిష్కరించారు.. అది కూడా పండగలా కార్యక్రమాన్ని నిర్వహించారు. అటు కోలాటాలు, ఇటు సాంప్రదాయ ఒగ్గు కళాకారుల నృత్యాలతో కుటుంబ సభ్యుల మధ్య ఘనంగా తన స్వీయ విగ్రహాన్ని ఆవిష్కరించుకున్నారు. వ్యవసాయం పట్ల ఉన్న అమితాసక్తే తనను ఇప్పటివరకు ముందుకు నడిపించిందని, మరోవైపు సామాజిక సేవ వైపు ఉరికొల్పిందని ఆయన అంటున్నారు.

## మాధవ సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు



నీలాగిరివార్త ప్రతినిధి కరీంనగర్, డిసెంబర్,15

మాధవ సేవాసమితి కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని ఆరెపల్లి, సీతారాంపూర్ ప్రాంతాల పరిధిలోకి వచ్చే శ్రీ రాజరాజేశ్వర కాలనీలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. నగరానికి చెందిన ప్రముఖ వైద్యులు చక్రవర్తుల రమణాచారి, ఎల్ రవికాంత్ , శేష శైలజల ఆధ్వర్యంలో వైద్య బృందం రాజరాజేశ్వర కాలనీలో అనారోగ్యంతో వున్న 115 మందికి



వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందుల పంపిణీ చేశారు. ఉచిత వైద్య శిబిరంలో భాగంగా మధుమేహ, థైరాయిడ్ పరీక్షలను కూడా నిర్వహించారు. బస్తీలోని ప్రముఖులు బొజ్జయ్య స్థానిక ప్రజల స్థితిగతులు, వారి ఆరోగ్య సమస్యల గురించి సమగ్రంగా తెలియజేశారు. అనంతరం డాక్టర్ రమణాచారి బస్తీ వాసులకు ఆరోగ్య సూచనలు, పరిసరాల పరిశుభ్రతల గురించి వివరించారు. ఈ శిబిరంలో మాధవ సేవాసమితి అధ్యక్షులు ఎల్లంకి హనుమంతరావు, కార్యదర్శి గుర్రాల మహేశ్వర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి కామారపు ప్రసాద్,విభాగ సహ వ్యవస్థ ప్రముఖ దావులూరి మురళీధర్ తో పాటు సమితి సభ్యులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పోరాట ఫలితమే మెస్ ఛార్జీల పెంపు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

మెస్ ఛార్జీల పెంపు బీఆర్ఎస్ పోరాట ఫలితమేనని పార్టీ యువజన విభాగం కామారెడ్డి పట్టణాధ్యక్షుడు చెలిమెల భానుప్రసాద్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం గురుకుల విద్యార్థులను ఎవరెస్టు శిఖరాలను అధిరోహించేలా చేస్తే.. ఈ ప్రభుత్వం ఏడాది పాలనలో ఆస్పత్రి బెడ్లపైకి చేర్చిందని విమర్శించారు. సీఎం, మంత్రులు మొక్కుబడిగా గురుకులాలను సందర్శిస్తున్న విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. వెంటనే గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు రాజేశ్, మసూద్, శ్రీను, గఫార్, సాయి పాల్గొన్నారు.

## డిపార్ట్మెంట్ వాళ్ళమని చెప్పి దళితుల భూమి కబ్జాయత్నం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ఎక్సైజ్ శాఖ , పోలీస్ శాఖ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్నామని భయభ్రాంతులను గురిచేస్తున్న పాత రాజంపేట గ్రామానికి చెందిన దళితులను కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని పాత రాజంపేట గ్రామ శివారులో గల సర్వేనెంబర్ 114/41 లో గల 5 ఎకరాల భూమి 15 మంది పొత్తుల గల భూమిని దౌర్జన్యంగా గణపురం ఎల్లయ్య పోలీస్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్, గణపురం రాజశేఖర్, గణపురం రాజకుమార్ పోలీస్ కానిస్టేబుల్, గణపురం ప్రవీణ్ కుమార్‌లు కబ్జా చేస్తూ అక్రమంగా మా భూమిని దున్నుతున్నారని ఇట్టి భూమిని 15 మంది కలిసి పంచుకుందాం అంటే ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అంటూ మా జోలికి వస్తే మిమ్మల్ని చంపుతామని భయభ్రాంతులకు గురిచేస్తూ బెదిరిస్తున్నారని మా భూమిలో జెసిబి ,టాక్టర్ పెట్టి చదును చేస్తే అడ్డుపడితే మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేయడమే కాకుండా అడ్డస్తే చంపివేస్తామని బెదిరిస్తున్నారని వారితో మాకు ప్రాణహాని ఉందని ఈ విషయం పైన కామారెడ్డి ఎమ్మార్వో , జిల్లా కలెక్టర్ కార్యాలయము ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగిందని, అంతేకాకుండా జిల్లా ఎస్పీ కి దేవునిపల్లి పోలీస్ స్టేషన్ లో కూడా ఫిర్యాదు చేయడం జరిగిందని అయినా కూడా వారు పట్టించుకోవడంలేదని, వారు పోలీస్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్నారని అందుకే అధికారులు పట్టించుకోవడంలేదని అదే గ్రామానికి చెందిన గణపురం రాజయ్య, బాలయ్య ,లింగం, రమేష్, అరుణ్, మహేందర్, రాజేందర్, మణెమ్మ, లత రాజవ్వ తెలిపారు. ఇప్పటికైనా జిల్లా ఎస్పీ సింధు శర్మ, జిల్లా కలెక్టర్ స్పందించి మాకు స్పందించి 5ఎకరాల భూమిని 15 మంది కుటుంబ సభ్యులకు ఇవ్వాలని అధికారులను వేడుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.



# నేడు సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణి దరఖాస్తులు హెల్ప్ డెస్క్ ద్వారా స్వీకరణ

## గ్రూప్-02 పరీక్షలకు విధులు కెటాయించిన వివిధ శాఖల అధికారులు అందుబాటులో ఉండరు

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:డిసెంబర్ 15:

సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు హెల్ప్ డెస్క్ ద్వారా మాత్రమే దరఖాస్తులు సమర్పించాలని,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమంపై కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్ -02 పరీక్షలకు,సంబంధిత శాఖల అధికారులు విధుల్లో నిమగ్నమై ఉన్నందున. అధికారులు ప్రజావాణికి అందుబాటులో ఉండరని తెలిపారు. ప్రజ లందరూ నేడు కలెక్టరేట్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్లో ప్రజావాణి దరఖాస్తులు అందజేయాలని కలెక్టర్ తెలిపారు.ఇట్టి విషయాన్ని ప్రజలందరూ గమనించి సహకరించాల న్నారు.

# కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్‌లో చేరిక

## మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ కండువా కప్పి స్వాగతం పలికారు



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

వికారాబాద్ మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ని వీడి బీఆర్ఎస్ లో చేరడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్ముకొని పని చేస్తే వచ్చేది ఏమీ లేదని వచ్చే నాలుగు సంవత్సరాలలో మళ్ళీ కెసిఆర్ పరిపాలన రావడం ఖాయమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు ఎలాంటి లబ్ధి పొందే అవకాశం లేదని అదే బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు పేద కుటుంబాలకు ఎన్నో ఉపయోగాలు ఉండయని పేర్కొన్నారు ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ మీద పూర్తిగా నమ్మకం పోయిందని పేర్కొన్నారు 6 గ్యారంటీలని అబద్ధాలు చెప్పి ప్రభుత్వం ఏర్పరచుకొని ప్రజలను మోసం చేసిరని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కావలి మల్లేశం, ఖలీల్ పాషా, కురువ ప్రవీణ్, కురువ మల్లేశం, మహేష్ కుమార్ తో పాటు పలువురు చేరడం జరిగిందని పేర్కొన్నారు.

# ప్రజా పాలనలో గూడులేని నిరుపేదలకు సొంతింటి కలను నిజం చేస్తాం

## మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీ. అర్ధ. సుధాకర్ రెడ్డి





నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

వికారాబాద్ మున్సిపల్ లోని వార్డు నెంబర్ 33 బిటిఎస్ కాలనీలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు నిరుపేద కుటుంబాలకు మంచి జరగాలని సదుద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన ఆరు గ్యారెంటీలో ఒకటైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కార్యక్రమాన్ని ఈరోజు 33 వ వార్డులో ప్రారంభించిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ . అర్ద సుధాకర్ రెడ్డి ఈ సందర్భంగా గత పది సంవత్సరాలుగా గడిచినబి ఆర్ ఎస్ ప్రభుత్వం నిరుపేదలకు ఎలాంటి ఇల్లు మంజూరు చేయలేదని ముఖ్యంగా వికారాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇచ్చినటువంటి రాజీవ్ గృహకల్ప మరియు ఇందిరమ్మ ఇల్లు మాత్రమే ప్రజలకు మేలు కలిగించాయని మళ్లీ ఇప్పుడు అదే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజా పాలనలొ ప్రజలకు ఇల్లు అందిస్తున్నామని మొదటి విడతలో భాగంగా ఖాళీ స్థలం ఉన్న ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి (5 లక్షల రూపాయలు ఎస్సీ ఎస్టీ లకు 6లక్షలు )ఆర్థిక సహాయం అందించి వారి సొంతింటి కలను నెరవేరుస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ వార్డు కమిటీ సభ్యులు, మున్సిపల్ వార్డు ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి

దేవరకొండ నీలగిరి వార్త




అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భముగా స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ నందు పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు నీలా బిక్షమయ్య కార్యదర్శి ఆత్మూరి ఆంజనేయులు కోశాధికారి కండె సత్యం ప్రోగ్రాం కోఆర్డినేటర్ అర్థం రమేష్ జోన్ చైర్మన్ నీలా సంజీవ కుమార్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చేదేళ్ల వెంకటేశ్వర్లు వాసవి కళ్యాణమండపం అధ్యక్షులు వాసా వెంకటేశ్వర్లు ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి సముద్రాల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ గ్రూప్-2 పరీక్షలు ప్రారంభం

## మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:డిసెంబర్ 15:




రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్షలు కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఆదివారం ప్రారంభం అయ్యాయి.జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.పరీక్షలు నిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలించారు. నిబంధనలు పక్కాగా పాటిస్తున్నారా లేదా అన్నది గమనించి పలు సూచనలు చేశారు.కమిషన్ మార్గదర్శ కాలను పాటిస్తూ సాఫీగా పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఆదివారం ఉదయం సెషన్ లో జరిగిన పరీక్షకు జిల్లాలో మొత్తం 5,855 మంది అభ్యర్థులకు గాను,2,868 మంది హాజరు కాగా,2,987 మంది గైర్హాజరు అయ్యారని 5,855.అభ్యర్థులకు గాను, మధ్యాహ్నం సెషన్‌లో 2859 పరీక్ష రాయిగా,2,996 మంది గైర్హాజరు అయ్యారని వివరించారు.ఆది,సోమ వారాలలో ఉదయం, మధ్యాహ్నం చొప్పున మొత్తం నాలుగు సెషన్లలో జరిగే గ్రూప్-2 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వెల్లడించారు.

# క్రిస్మస్ పండుగ వేళ చేనేత హస్తకళ వస్త్రాలు 26వ తేదీ వరకు బంపర్ ఆఫర్







నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:డిసెంబర్ 15:

మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తాలోని జీకేఆర్ గార్డెన్‌లో క్రిస్మస్ పండుగ సందర్భంగా బంపర్ ఆఫర్ ఈనెల 26 వ తేదీ వరకు అతి తక్కువ ధరలకు చేనేత హస్తకళ హ్యాండ్లూమ్,హ్యాండీక్రాఫ్ట్ , చేనేత వస్త్రంలు, హస్తకళలు అతి తక్కువ ధరలకు అమ్మబడునని చేనేత హస్తకళ మేనేజర్ పవన్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడ దొరకని చేనేత వస్త్రములు మా షాపింగ్ మాల్ లో దొరుకునని ఆయన అన్నారు. గద్వాల్ శారీస్,బెంగాలీ, చెందేరి, ఢిల్లీ,ప్రొద్దుటూరు, మంగళగిరి,కలంకారి శారీస్,డ్రెస్ మెటీరియల్స్, బెడ్ షీట్స్,లుంగీలు,పొందూరు శారీస్, పోచంపల్లి బెడ్ షీట్స్,పట్టు సారీస్,బెనారస్ కోటా శారీస్, ఢిల్లీ కట్ వర్క్స్, బాంబే రెడ్మేట్స్,లాంటి చేనేత వస్త్రములు అతి తక్కువ ధరలో అమ్మబడునని ఆయన తెలిపారు.అలాగే(హస్తకళలు) కొండపల్లి, ఏటికొప్పాక బొమ్మలు, హైదరాబాద్ నుండి ముత్యాలు ఖాది, గ్రామోద్యోగ, ఆయుర్వేద ఔషధాలు,లెదర్ బ్యాగులు, జ్యూట్ బ్యాగులు, మైసూర్ రోజ్ వుడ్ ప్యానల్స్, షరాన్ పూర్ వుడెన్ లాకర్స్, బ్లాక్ మెటల్,బ్రాస్,వైట్ మెటల్స్,ఎన్నో మరెన్నో రక రకాల పట్టు చేనేత హస్తకళ వస్తువులు చాలా అతి తక్కువ ధరకే మావద్ద లభించును అని మేనేజర్ పవన్ కుమార్ తెలిపారు. ఇలాంటి చేనేత హస్తకళ తయారు చేసిన వస్తువులు ఎక్కడ కూడా దొరకవు అని ఆయన అన్నారు.

# కేజీబీవీ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

## కేజీబీవీ విద్యాలయాల్లో చిల్డ్రన్ కేర్ టేకర్ లను నియమించాలి

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి



ఉపాధ్యాయ సంఘాలు విద్యావంతుల వేదిక నాయకుల విజ్ఞప్తి... వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్డిఓ ఆఫీస్ ఎదుట సమగ్ర శిక్ష ఉద్యోగులు కేజీబీవీ సిబ్బంది చేపట్టిన సమ్మె సంఘీభావం తెలుపుతూ ఈసందర్భంగా విద్యావంతుల వేదిక నాయకులు ఉపాధ్యాయ సంఘాల నాయకులు (యూనియన్ బాధ్యులు) మాట్లాడుతూ కేజీబీవీ ఉపాధ్యాయ, ఉద్యోగులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం,మినిమం టైం స్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.చాలిచాలని జీతాలతో జీవితాలు గడుపడం రోజు రోజుకు భారం అవుతుందని, నిత్య అవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అందుకుంటున్నా యని పని భారం ఎక్కువ అవుతున్నా జీతాలు పెరుగటం లేదని ఉపాధ్యాయులు ఉద్యోగులు వాపోయారు. ఏళ్ల తరబడి తక్కువ వేతనంతో ప్రభుత్వం వెట్టిచాకిరి చేయిస్తుందని, విద్యాలయాల్లో చిల్డ్రన్ కేర్ టేకర్‌లను వెంటనే ప్రభుత్వం స్పందించి నియమించాలని అన్నారు ప్రభుత్వం అన్ని సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి పరిష్కారం చూపాలన్నారు. ఇట్టి నిరసన కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్ యుటిఎఫ్ మండలాధ్యక్షులు గౌరారం గోపాల్ పి ఆర్ టి యు అధ్యక్షులు అనిల్ కుమార్ తపస అధ్యక్షులు బాకారం చంద్రశేఖర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మా రెడ్డి దంపతులను సన్మానించిన శ్రీ సాయిబాబా శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయ కమిటీ



దేవరకొండ నీలగిరి వార్త

వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైనటువంటి మార్పులకు శ్రీకారం చుట్టినటువంటి భూమి బిడ్డ పద్మా రెడ్డి దంపతులను దేవరకొండ శ్రీ సాయిబాబా శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయ కమిటీ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు ఇల్లందుల శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ భారతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ మినీయానీర్ ఇండియన్ అగ్రికల్చర్ అవార్డుకు ఎంపిక చేసి నా సందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేంద్రియ ఎరువులతో వ్యవసాయాన్ని చేయిస్తూ రైతు రాజు అంటూ సగర్వంగా వ్యవసాయంలో అనేకమైన నూతన పద్ధతుల ద్వారా వ్యవసాయాన్ని చేస్తున్నటువంటి యువ రైతులకు ఆదర్శంగా నిలుస్తున్న గొప్ప దార్శానికుడు లోకసాని పద్మా రెడ్డి అని అన్నారు. శాస్త్రవేత్తలకే శాస్త్రవేత్తగా నూతన వంగడాలతో అద్భుతమైన పంటలను పండిస్తున్న రైతు పద్మా రెడ్డి అని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు దేవాలయం నుండి వేద బ్రాహ్మణులచే అర్చనలు నిర్వహించి ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి కర్నాటి జనార్ధన్ ,కోశాధికారి దొడ్డి అశోక్ ,నీల పాండరయ్య, పానుగంటి మల్లయ్య, జైపాల్ రెడ్డి, అల్వాల్ రెడ్డి, దామోదర్ రెడ్డి ,దొడ్డి వెంకటేశ్వర్లు పున్న వెంకటేశ్వర్లు, కర్నాటి పురుషోత్తం ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# పెంచికలపేట గ్రామంలో బూత్ కమిటీల నియామకం



ఎల్కతుర్తి మండలం నీలగిరి వార్త ప్రతినిధి

ఎల్కతుర్తి మండలంలోని పెంచికలపేట గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కుడుతాడి చిరంజీవి అధ్వర్యంలో గ్రామంలోని 266-267 బూతులకు సంబంధించి బూత్ కమిటీలు వేయడం జరిగింది,, ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పార్టీ బలోపేతం కోసం పని చేయాలని కోరడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పల్లేపాటీ మధుకర్, పెంచికల పేట గ్రామ ఎన్నికల ఇంచార్జ్ అడేపు శ్రీవర్ధన్, మండల పార్టీ కార్యదర్శి సుకునే సుధాకర్ రావు, మాజీ సర్పంచ్ సురేష్ రెడ్డి, సాయి తేజ , రామ కృష్ణ, మధుకర్ రెడ్డి, సదానందం, రమేష్, పవన్ కుమార్, ప్రశాంత్, శివ, చిరంజీవి, మధుకర్, ముప్పు రమేష్, ప్రసాద్, భాస్కర్, రాజ్ కుమార్, బాలరాజు, సాయి కుమార్ ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన భూమన్న పరశురాం రెడ్డి

## వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అర్ధ సుధాకర్ రెడ్డి





నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

వికారాబాద్ జిల్లా పరిగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా బాధ్యత స్వీకరించిన భూమన్న గారి పరశురాం రెడ్డిని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సన్మానించారు వారితోపాటు వైస్ చైర్మన్ సన్మానించడం జరిగిందని పేర్కొన్నారు. పరిగి మార్కెట్ యార్డులో వారిద్దరితో ప్రమాణస్వీకారం చేయించడం జరిగిందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ ముదిరాజ్. టిప్పు. తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు అన్నప్రసాదం



దేవరకొండ నీలగిరి వార్త

హరిహర పుత్ర అయ్యప్ప స్వామి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని అయ్యప్ప మాలధారణ మాసమంతా సుఖమయం కావాలని దీక్షబూనిన అయ్యప్ప స్వాములకు స్థానిక లిటిల్ ఫ్లవర్ అప్పర్ ప్రైమరీ స్కూల్ కరస్పాండెంట్ చేరుపెల్లి రాజేష్ రమ్య లు ఆదివారం అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదాన్ని ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా స్వాములను ఆహ్వానించి పూజలు నిర్వహించారు అనంతరం స్వాములకు తీర్థప్రసాదాలు అందించి స్వాములకు అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులకు తదితరులు పాల్గొన్నారు.

# దత్త జయంతి వేడుకల్లో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్



దేవరకొండ నీలగిరి వార్త

ఆధ్యాత్మికమైన జ్ఞానం పెంపొందించుకొని ధార్మిక ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటూ జన్మను సార్ధకత చేసుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. దత్త జయంతిని పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని శ్రీ సాయిబాబా శ్రీ జ్ఞాన సరస్వతి దేవి దేవాలయంలో దత్త జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ ఎమ్మెల్యేను ఆహ్వానించి శాలువాతో ఘనంగా సన్మానించి సాయిబాబా జ్ఞాన సరస్వతి పూజలు నిర్వహించి వేద పండితులతో ఆశీర్వాదాన్ని అందించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయంలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ భక్తి భావాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తున్నారని దినదినాభివృద్ధి జరుగుతున్న సాయిబాబా దేవాలయం దేవరకొండ పట్టణంలో మరింత అభివృద్ధి సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు ఇల్లందుల శ్రవణ్ కుమార్ పానుగంటి మల్లయ్య, కార్యదర్శి దొడ్డి సుధాకర్ కోశాధికారి కర్నాటి జనార్ధన్, మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, కమిటీ సభ్యులు అల్వాల్ రెడ్డి, జయపాల్ రెడ్డి, దామోదర్ రెడ్డి, నీల సంజీవ్ కుమార్ ,బెజవాడ నరేందర్ ,వాస వెంకటేశ్వర్లు,దొడ్డి వెంకటేశ్వర్లు ,కర్నాటి పురుషోత్తం, పున్న వెంకటేశ్వర్లు. పులిపాటి సన్నీ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావును కలిసిన తెలంగాణ ప్రయివేట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వల్లీటి ఆదివారం సంతోష్ కుమార్ గౌడ్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

కూకట్ పల్లి ఏమ్మెల్యే మాధవరం కృష్ణ రావు ని తన నివాసంలొ తెలంగాణా ప్రైవేట్ ఉద్యోగుల సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు వల్లీటీ సంతోష్ కుమార్ గౌడ్ కలిసి కాంగ్రెస్ పార్టీ స్థానికులకు 75%రిజర్వేషన్ చట్టం అమలు చేస్తాం అని మేనిఫెస్టో లొ పెట్టడం జరిగింది.కావున మీరు అమలు అయ్యేల ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకోరావాలని కోరడం జరిగింది. ఏమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. శాసన సభలో లో తప్పకుండ ఈ అంశం పై మాట్లాడుతాను అని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో స్వచ్ఛ ఆటో టిప్పర్ జేఏసీ చైర్మన్ ఎత్తిరి గోపి, వైస్ చైర్మన్ మల్లేష్ సంఘం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సూర్యాపేట ప్రజలకు అందుబాటులో సంగం డైరీ ఉత్పత్తులు

### కూరగాయల మార్కెట్ రోడ్ లో సంగం డైరీ ప్రారంభం




నీలగిరి వార్త, సూర్యాపేట:-

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కూరగాయల మార్కెట్ రోడ్ లో సంగం డైరీ ఉత్పత్తుల దుకాణం కిషోర్ మిల్క్ పార్లర్ ను సంగం డైరీ సూర్యాపేట డీలర్ వనమాముల సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రసిద్ధి చెందిన సంగం బ్రాండ్ పాలు, పెరుగు, ఐస్ క్రీము లను సూర్యాపేట కూరగాయల మార్కెట్ రోడ్ లో ప్రారంభించినట్లు తెలిపారు. ప్రజలు నాణ్యమైన, రుచిగల సంగం బ్రాండ్ పాల ఉత్పత్తులను ఆదరించాలని ఆయన చెప్పారు. పట్టణంలోని దుకాణదారులకు సంగం బ్రాండ్ ఉత్పత్తులు హెూల్ సేల్ ధరలకే లభిస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో దుకాణ యజమాని వనమాముల సత్యనారాయణ మాధవి దంపతులు, ప్రముఖ వ్యాపారులు గుణగంటి రాములు, గోగుల రమేష్, కందాల భాస్కర్, గఫార్, ఆరుట్ల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎత్తిపోతల పథకంలో పాత సిబ్బందిని కొనసాగించాలి

### ప్రైవేట్ ఏజెన్సీ ద్వారా నూతనంగా సిబ్బంది ఎంపిక నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

### ఎత్తిపోతల ఉద్యోగాలను లక్షల్లో అమ్ముకుంటున్న ఏజెన్సీ నిర్వాహకులు.బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉడుం కృష్ణ

మునగాల: ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్15



మునగాల:నాగార్జునసాగర్ ఎడమకాలపై గల లిఫ్ట్ ఎత్తిపోతల పథకాలలో ఎన్నో ఏళ్ల నుండి చాలీచాలని వేతనంతో వెట్టి చాకిరీ చేస్తున్న సిబ్బందిని యధావిధిగా కొనసాగించాలని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉడుం కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ, గత 25 సంవత్సరాల నుండి ఎత్తిపోతల పథకాలలో పనిచేస్తున్న ఆపరేటర్లు లస్కర్లు వాచ్మెన్ లను యధావిధిగా కొనసాగిస్తూ వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, వారి స్థానంలో ప్రైవేటు ఏజెన్సీ ద్వారా నూతనంగా ఉద్యోగాలను భర్తీ చేసే ఆలోచనని ప్రభుత్వం విరమించుకోవాలని వారుఅన్నారు, ఎత్తిపోతల పథకాలను నమ్ముకుని చాలీచాలని వేతనంతో ఎంతోమంది సిబ్బంది పనిచేస్తున్నారని నేడు నూతనంగా ఏజెన్సీ ద్వారా నియామకాలు చేపడితే గతంలో పనిచేసిన పాత సిబ్బంది కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి దాపురిస్తుందని, కావున ప్రభుత్వం పాత సిబ్బందిని కొనసాగించాలని కోరారు, రాష్ట్ర ప్రభుత్వం ఎత్తిపోతల పథకాలలో పాత సిబ్బంది స్థానంలో నూతనంగా నియామకాలు చేపట్టాలని నిర్ణయంతో, ప్రైవేటు ఏజెన్సీ నిర్వాహకులు ఇదే అదునుగా భావించి ఎత్తిపోతల పథకంలో పంపు ఆపరేటర్లు, లస్కర్లు, వాచ్మెన్ ల ఉద్యోగాల భర్తీకి అవినీతి అక్రమాలకు పాల్పడుతూ పలువురి నుండి లక్షల్లో డబ్బులు వసూలు చేస్తూ ఉద్యోగాల భర్తీ చేస్తున్నారని, మండల వ్యాప్తంగా అధికార పార్టీ నాయకుల కనుసనల్లో ఎత్తిపోతల ఉద్యోగాల కోసం లక్షల్లో చేతులు మారుతున్న నియోజకవర్గ ఎమ్మెల్యే మరియు మంత్రి ఏమీ తెలవనట్లు ప్రవర్తించడం సరికాదని, ఇలాంటి చర్యలు ఎత్తిపోతల పథకాల వ్యవస్థకు తీవ్ర విఘాతం కలిగిస్తాయని భవిష్యత్తులో ఎత్తిపోతల పథకంలో పనిచేస్తున్న సిబ్బందికి జీతాలు సైతం ఇచ్చే పరిస్థితి ఏజెన్సీ నిర్వాహకులకు ఉండదని కావున స్థానిక ఎమ్మెల్యే పద్మావతి మరియు భారీనీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, తక్షణమే స్పందించి ఎత్తిపోతల పథకంలో పాతసిబ్బందిని కొనసాగిస్తూనిర్ణయంతీసుకోవాలని లేనియెడల తాము పోరాటానికి సిద్ధమవుతామని తెలిపారు.

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

శేరిలింగం పల్లి నీలగిరి వార్త



మియాపూర్ డివిజన్ పరిధిలో గల వివేకానంద సేవా సంఘం వృద్ధుల ఆశ్రమంలో మెడికవర్ హాస్పిటల్స్, చందా నగర్ వారి సౌజన్యంతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఉదయం గం. 9.00 ల నుండి మధ్యాహ్నం గం. 2.00 వరకు ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో ఎత్తు, బరువు, కంటి, దంత, రక్తపోటు, షుగర్, పల్స్, ఈ.సీ.జీ. మొదలగు పరీక్షలు నిర్వహించారు. వైద్యులు డాక్టర్ అనూష (జనరల్ ఫిజిషియన్), డాక్టర్ అక్షయ్ కుమార్ (డెంటల్), విజన్ ఐ కేర్ రాము తదితరులు వైద్యసేవలు అందించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ " మారిన జీవనశైలిలో పర్యావరణంలో వస్తున్న అనేక మార్పులవల్ల ప్రజలు అనేక వ్యాధులకు గురవుతున్నారు" అని అన్నారు. " ఆరోగ్యమే మహాభాగ్యం" కావున, కొన్ని జాగ్రత్తలు తీసుకున్న యెడల మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరు నిత్యం వ్యాయామం, యోగ, ధ్యానము, నడక, కనీసం 40 నిమిషాలు చేయాలి. సాధ్యమైనంత వరకు తాజా ఆకుకూరలు, సీజనల్ ఫ్రూట్స్, పాలు, పాల ఉత్పత్తులు, చేపలు, గ్రుడ్లు, తృణధాన్యాలు, డ్రై ఫ్రూట్స్ వంటి పౌష్టికాహారం తీసుకొని, ఆరోగ్యం కాపాడుకోవాల ని తెలిపారు. " సాధ్యమైనంత మేరకు ఆల్కహాల్, పొగాకు, పొగాకు ఉత్పత్తులు, ఇతర మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాల "ని తెలిపారు. " అనారోగ్యంగా ఉంటే, అశ్రద్ధ చేయకుండా, వెంటనే వైద్యులను సంప్రదించి, వారి సూచనలు, సలహాలు పాటించి, ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాల " ని సూచించారు. " మనం తీసుకొనే ఆహారం సమయ పాలన పాటించాలని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ఆశ్రమ నిర్వాహకులు సుందర ప్రసాద్, సంఘ సేవకుడు వెంకట్ మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాలం శ్రీనివాస్, తలుపుల శ్రీనివాస్ యాదవ్ హాస్పిటల్ ప్రతినిధి నరేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరంలో వృద్ధులు పిల్లలకు 90 మందికి వైద్యసేవలు అందించారు.

## ఘనంగా దేవరకొండలో దత్త జయంతి వేడుకలు

### శ్రీ షిరిడి సాయిబాబా శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో

### జయంతి వేడుకలలో గీతా పారాయణం హెూమం

### పాల్గొన్న పలువురు దంపతులు

### పెద్ద ఎత్తున హాజరైన భక్తులు

### అన్న ప్రసాదం వితరణ

### భక్తులను భక్తి మార్గం వైపు నడిపించాలి

### ఆకట్టుకున్న మైనంపాటి ప్రసాద్ ప్రవచనాలు

### భక్తుల ప్రోత్సాహం దాతల సహకారంతో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తాం

### ఆలయ అధ్యక్షులు ఇల్లందుల శ్రవణ్ కుమార్





దేవరకొండ నీలగిరి వార్త

మనస్సు శుద్ధి కావడం కోసం కర్మలు చేస్తూ శుద్ధి చేసే కర్మలు సృష్టికి ప్రతిరూపాలుగా నిలుస్తాయి శుద్ధి కానటువంటి మనసు జ్ఞానాన్ని పట్టుకోలేదని మైనంపాటి ప్రసాద్ అన్నారు. దేవరకొండ శ్రీ షిరిడి సాయిబాబా జ్ఞాన సరస్వతి దేవాలయంలో దత్త జయంతిని పురస్కరించుకొని గీతా సత్సంగ సమితి ఆధ్వర్యంలో గీతా పారాయణం యజ్ఞం నిర్వహించి అనంతరం ఆయన అద్భుత ప్రవచనాల లలో భాగంగా ఆయన మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగత్తులో జ్ఞానం ఉన్నవారు ఎవరంటే దత్త భగవానుడు మాత్రమే ఆయన ఈ జగతికి జ్ఞాన జగత్తును ఇచ్చిన గొప్ప భగవంతుడు అని తెలిపారు. దత్త భగవానుడు ఆచంట కాలాంతం ఈ భూమిపై నడిగాడుతుంటాడని తెలిపారు. దత్త భగవాన్ ని అనుగ్రహం ద్వారా మార్పు సంభవిస్తుందని మనిషి ఎన్ని చేసినా ఎలా ఉన్నా ఎంత సంపాదించినా భయాన్ని పారదోలాలంటే జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు ఇల్లెందుల శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ దేవాలయాలను సందర్శించి గొప్ప వ్యక్తుల ప్రవచనాలు విన్నవారికి అద్భుతమైన జ్ఞాన సంపద సంభవిస్తుందని తెలిపారు. గీత సత్సంగ సమితి అధ్యక్షులు నీల పాండరాయ ఆధ్వర్యంలో గీతా పారాయణం నిర్వహించి మహా హెూమాన్ని నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారని దత్త జయంతి ప్రతి సంవత్సరం దేవాలయంలో నిర్వహిస్తున్నామని తెలిపారు ఈ సందర్భంగా భారతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ మినియనీర్ ఇండియన్ అగ్రికల్చర్ అవార్డును పొందినటువంటి లోకసాని పద్మారెడ్డిని ఆలయ కమిటీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పానుగంటి మల్లయ్య నీలపాండరాయ్య, కార్యదర్శి దొడ్డి సుధాకర్ కోశాధికారి కర్నాటి జనార్ధన్ , దొడ్డి వెంకటేశ్వర్లు ,జయపాల్ రెడ్డి, అల్వాల్ రెడ్డి, దామోదర్ రెడ్డి, పున్నవెంకటేశ్వర్లు, కర్నాటి పురుషోత్తం, శీల వెంకన్న, బెజవాడ నరేందర్ ,నీలసంజీవ్ కుమార్ ,వాస వెంకటేశ్వర్లు ,జగత్ రెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ క్యాంప్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### రెడ్డి సంక్షేమ సంఘం అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

### ప్రారంభించిన పిసిసి సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి





నీలగిరి వార్త, సూర్యాపేట:-

సూర్యాపేట జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం సూర్యాపేట ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత హెల్త్ క్యాంప్ ను పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిసిసి సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి అన్నారు. ఆదివారం నాడు విద్యానగర్ లోని బేబిమూన్ స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో ముఖ్య అతిధిగా పాల్గొని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హైదరాబాదు యశోద ఆసుపత్రికి చెందిన 13 మంది వైద్యులు, సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్ నందు బిపి, సుగర్, ఇసిజి, కార్డియాలజి, బోన్ స్కానింగ్ పరిక్షలు పేదలకు ఎంతగానో ఉపయోగపడుతాయని అన్నారు. గతంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా కంటి పరిక్షలు నిర్వహించి, కంటి ఆపరేషన్ లను ఉచితంగా నిర్వహించారని అన్నారు. రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బిటెక్ చదువుతున్న పేద విద్యార్ధి మందడి రోహిత కు లాప్ టాప్ ను అందజేశారు. హెల్త్ క్యాంప్ కు సహాయంగా స్ధానిక వ్యాపారులు యామా ప్రభాకర్ 15 వేల రూపాయల మందులను అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, కరీమ్ బేగ్, తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, పోలబోయిన నర్సయ్య యాదవ్, రెడ్డి సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, అధ్యక్షులు గోదాల రంగారెడ్డి, ఉపాధ్యక్షులు సునీల్ రెడ్డి, కోశాధికారి చిలుముల శ్రీనివాస రెడ్డి, సభ్యులు కట్కూరి చంద్రారెడ్డి, వెంకట్రామిరెడ్డి, సైదిరెడ్డి, వెన్న వెంకటరెడ్డి, దండ వెంకటరెడ్డి, కాకి మల్లారెడ్డి, సూరం అనిల్ రెడ్డి, నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-2 పరీక్షా కేంద్రాలను సందర్శించిన జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కే. నరసింహారెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:




జిల్లాలో 19 కేంద్రాల్లో ప్రశాంత వాతావరణంలో మొదలయిన గ్రూప్-2 పరీక్ష.09.30 గంటలకు పరీక్షా కేంద్రాల గేట్లను మూసివేసిన అధికారులు.పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు,163 బిఎన్ఎస్ఎస్ (144సెక్షన్) అమలు.జిల్లాలో పరిధిలో ఉన్న 19 గ్రూప్ -2 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాటు చేసామని పరీక్ష కేంద్రాల వద్ద రూట్ లలో ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి,ఎస్.ఐ స్థాయి అధికారులను నియమించమని అన్నారు.కామారెడ్డి పట్టణంలోని పలు పరీక్ష కేంద్రాలను పరిశీలించి బందోబస్తులో ఉన్న అధికారులకు పలు సూచలు చేశారు. అడిషనల్ ఎస్పీ వెంట డిఎస్పీ నాగేశ్వరరావు, సి.ఐ చంద్రశేఖర్ రెడ్డి టౌన్ ఇన్స్పెక్టర్ మరియు సిబ్బంది ఉన్నారు.

## నేతాజీ నగర్ కాలనీ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి శుభాకాంక్షలు

### తెలియజేసిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీలో అభివృద్ధి పనులు సిసి రోడ్లకు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు కాలనీ అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్.ఈ సందర్భంగా భేరి రామచందర్ యాదవ్ గారు మాట్లాడుతూ సిసి రోడ్లకు 30 లక్షల రూపాయలు మంజూరు చేయగా మరియొక యాభై లక్షల రూపాయలు ఇంకా మిగతా సిసి రోడ్లకు మంజూరు చేసినారు. తొందర్లోనే నేతాజీ నగర్ కాలనీలో అన్ని గల్లిల్లలో సిసి రోడ్లు డ్రైనేజీ వర్కులు పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది అని అన్నారు. ఎమ్మెల్యే కి కార్పొరేటర్ కి ధన్యవాదాలు తెలియజేసిన కాలనీ అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్. ఈ కార్యక్రమంలో కాలనీ ఉపాధ్యక్షులు రాయుడు, కె నరసింహ యాదవ్, వెంకన్న, మహిళా అధ్యక్షురాలు రజిత లాల్ రెడ్డి, తెలుగు సుభాష్ ముదిరాజ్, అసోసియేషన్ సభ్యులు మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణం చేయాలి

### సిపిఎం నాయకులు మెదరమెట్ల వెంకటేశ్వరరావు



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 15

మునగాల:అర్హులైన పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇచ్చి పేదవారిని ఆదుకోవాలని సిపిఎం నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .స్థానిక మునగాల మండలం కొక్కిరేణి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే సందర్భంగా వివిధ ఇండ్లను పరిశీలించడం జరిగింది. ఈసందర్భంగావారు మాట్లాడుతూ, రాష్ట్రప్రభుత్వం అర్హులైన పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తామని వాగ్దానం చేసి నేటికీ సంవత్సరకాలం అవుతున్న ఆ వాగ్దానం అమలు కాలేదని ఆ హామీని వెంటనే అమలు చేయాలని వారు అన్నారు.. రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా అనేకమంది పేదవాళ్లు నేటికీ పూరి గుడిసెలో ఉంటూ జీవనం సాగిస్తున్నవారు చాలామంది ఉన్నారని వారికి తక్షణం డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చేయాలనివారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్ గ్యారంటీలు అమలు చేస్తానని పేదవారికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారన్నారు. కొన్ని సంవత్సరాలుగా గ్రామాలలో పేద బడుగు బలహీన వర్గాల వారు పూరి గుడిసెలలో ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారని అట్లాంటి అర్హులైన పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చేయాలని పేదలకోసం పేదప్రజలకోసం సిపిఎం పార్టీ అనునిత్యం పోరాటాలు చేస్తుందని పేదల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సిపిఎం పార్టీ నిరంతరంపోరాటంచేస్తుందని వారుఅన్నారు, ఈ కార్యక్రమంలో మండలకమిటీసభ్యులు రేఖ లింగయ్య,శాఖకార్యదర్శి నందిగామ సైదులు, మాజీ సర్పంచ్ రావులపెంట వెంకన్న, వైస్ సర్పంచ్ రావులపెంట బ్రహ్మం, మిట్టగనుపుల సైదులు, ములకలపల్లి సైదులు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ యువజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దండు వినోద్ ఆధ్వర్యంలో నరేందర్ కు సన్మానం



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణానికి చెందిన పొలాస నరేందర్ కు జాతీయ బీసీ యువజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దండు వినోద్ అద్వర్యంలో బీసీ సాధికరిత సంఘం జిల్లా అధ్యక్షులుగా నియమింపబడిన పొలాస నరేందర్ తో సమావేశం అయ్యి సత్కరించడం జరిగింది ఈ సందర్భంగా పొలాస నరేందర్ బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగానికి అన్నీ విధాలా సహాయ సహకారాలు అందిస్తామనీ మరియు కలిసి పనిచేద్దామని తేలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వంగ వంశీకృష్ణ మరియు యువజన విభాగం పట్టన అద్యక్షుడు మంత సందీప్ పాల్గొన్నారు.

## దత్త జయంతి పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే సురేందర్



నీలగిరి వార్త,

ఎల్లారెడ్డి మండల కేంద్రంలో గల దస్తగిరి ఆశ్రమంలో దత్త జయంతి నీ పురస్కరించుకొని ఎల్లారెడ్డి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జజాల సురేందర్ ప్రత్యేక పూజలు వేదపండితుల ఆధ్వర్యంలో నిర్వహించారు ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే సురేందర్ మాట్లాడుతూ దైవ మార్గంలో ప్రజలు నడవాలని ఆయన అన్నారు అంతేకాకుండా దస్తగిరి ఆశ్రమంలో ఆలయ నిర్మాణానికి భూమి పూజలను ఇటీవల నిర్వహ్షిరని ఆయన అన్నారు ఎల్లారెడ్డి మండల ప్రజలకు శుభ పరిణామం అని రానున్న రోజుల్లో దస్తగిరి ఆశ్రమం మరింత అభివృద్ధి చెందాలని దానికి భక్తులతోపాటు ప్రజలు సహాయ సహకారాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు అనంతరం ఆలయ అర్చకులు శ్రీనివాస్ భద్రి గార్లు మాజీ ఎమ్మెల్యే సురేందర్ ను వేదమంత్రాలతో ఆశీర్వదించారు అనంతరం దస్తగిరి ఆశ్రమ కమిటీ సభ్యులు శాలువను కప్పి ఘంగా సన్మానించి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జలంధర్ రెడ్డి బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు అదిమూలం సతీష్ కుమార్ ఎల్లారెడ్డి సొసైటీ అధ్యక్షులు ఎగుల నర్సింలు మునిసిపల్ సభ్యులు ఎరుకల సాయిలు శ్రీనివాస్ నాయక్ మాజీ సర్పంచ్ రఘువీర్ గౌడ్ శ్రవణ్ ఇమ్రాన్ గంగారెడ్డి భర్కాత్ నాగం సురేందర్ నాగరాజు రవి మనోజ్ కృష్ణ రెడ్డి దేవదాస్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ





నీలగిరి వార్త ఎల్లారెడ్డి:

ఎల్లారెడ్డి మండలంలోని బిక్కనూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మ్యాతరి అమృత రావు వాళ్ల అమ్మగారు మ్యాతరి శివవ్వ అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ఆదివారం బిక్కనురు గ్రామానికి వెళ్ళి మ్యాతరి శివవ్వ పార్థివదేహానికి పూలమాలవేసి వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని వేడుకు న్నారు. అమృత రావు కుటుంబానికి అధ్వర్య పడొద్దు ధైర్యం గా ఉండమని మనోధైర్యం కల్పించారు. ఆయనతో పాటు ఎల్లారెడ్డి సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింహులు, సొసైటీ డైరెక్టర్ చెన్నంగారి సుఖేందర్ రెడ్డి, భిక్కనూరు గ్రామ ఉప సర్పంచ్ గోనె శ్రీకాంత్, నెల్లి గోపాల్ తదితరులు ఉన్నారు.

## గ్రూప్-2 పరీక్షకు అభ్యర్థుల హాజరు సగం శాతం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

గ్రూప్-2 పరీక్షలకు హాజరు శాతం సగమే నమోదైంది. ఆదివారం నిర్వహించిన రెండు పరీక్షలకు అభ్యర్థులు అంతంతమాత్రంగానే హాజరయ్యారు. మొత్తం 8,085 మంది అభ్యర్థులు పరీక్ష రాయాల్సి ఉండగా.. ఉదయం 3,971 మంది హాజరు కాగా 4,114 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం 3,917 మంది హాజరు కాగా.. 4,168 మంది పరీక్ష రాయలేదు. ఉదయం కంటే మధ్యాహ్నం 54 మంది ఎక్కువ గైర్హాజరయ్యారు. మొత్తంగా మొదటి రోజు 50 శాతం మాత్రమే హాజరయ్యారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసుల బందోబస్తు కొనసాగింది. పరీక్ష కేంద్రాలను జిల్లా అడిషనల్ ఎస్పీ నర్సింహారెడ్డి పరిశీలించారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మున్నూరు కాపుల మద్దతు

**హుజూర్‌నగర్‌లో త్వరలో మున్నూరు కాపుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తాం**

**మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోలా నాగేశ్వరరావు.**





నీలగిరి వార్త, హుజూర్ నగర్

తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మున్నూరు కాపుల మద్దతు ఉంటుందని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోల నాగేశ్వరరావు,శాసనాల నాగ సైదయ్య, కామిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు.

ఆదివారం సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో ఏర్పాటు చేసిన మున్నూరు కాపు సమావేశంలో వారు మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చిన విధంగానే స్థానిక సంస్థల ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీకి మున్నూరు కాపు సంఘం పూర్తి మద్దతు ఇస్తుందని తెలిపారు. కొంతమంది వ్యక్తిగత స్వార్థంతో కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తున్నారని,వ్యక్తిగత ప్రయోజనాల కన్నా మున్నూరు కాపు సంఘం ప్రయోజనాలే ముఖ్యమని అన్నారు.

మున్నూరు కాపులు రాజ్యాధికారం సాధించేందుకు ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలని కోలా నాగేశ్వరరావు, శాసనాల నాగ సైదయ్య పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం మున్నూరు కాపు మిత్రులు పనిచేయాలని పిలుపునిచ్చారు. మున్నూరు కాపులకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు చేస్తుందని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం మున్నూరు కాపులు నిరంతరం కృషి చేస్తున్న విషయాన్ని వారు గుర్తు చేశారు. మున్నూరు కాపులకు కాంగ్రెస్ పార్టీ కేంద్రంలోనూ,రాష్ట్రంలోనూ కీలకమైన పదవులు ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

కేంద్రంలో,రాష్ట్రంలో మంత్రులుగా మున్నూరు కాపులకు ఎంతో మందికి పదవులు ఇచ్చిందని,పార్లమెంటు, రాజ్యసభ సభ్యులుగా అవకాశం కల్పించిందని అన్నారు. రాష్ట్రంలోని ఇతర కులాలకు ఏర్పాటు చేసిన విధంగానే మున్నూరు కాపులకు కార్పొరేషన్ ప్రకటించిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ మున్నూరు కాపులకు న్యాయం చేస్తున్న నమ్మకం ఉన్నదని అన్నారు. సర్పంచ్,ఎంపీటీసీ,జడ్పిటిసి,సహకార సంఘం ఎన్నికలతో పాటుగా మున్సిపల్ ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీకి మున్నూరు కాపుల మద్దతు ఉంటుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్మన్ గా పుంజాల అలేఖ్య,ప్రభుత్వ విప్ గా ఆది శ్రీనివాస్ కు అవకాశం కల్పించి సముచిత స్థానం కల్పించారని గుర్తు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మున్నూరు కాపులకు నామినేట్ పదవుల్లో అవకాశం కల్పించనున్నదని తెలిపారు.

హుజూర్ నగర్ లో త్వరలో నియోజకవర్గ స్థాయిలో మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఆత్మీయ సమ్మేళనానికి రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తంకుమార్ రెడ్డి, పద్మావతి రెడ్డి దంపతులను ఆహ్వానించనున్నట్లు వారు వెల్లడించారు. మున్నూరు కాపుల అభివృద్ధికి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎంతో కృషి చేశారని తెలిపారు.

ఈ సమావేశంలో మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు కాసర్ల నాగేశ్వరరావు, ఆవుల వెంకటయ్య,కడియం శ్రీనివాసు, కాల్వ లక్ష్మయ్య,కాల్వ పెద్ద వెంకటేశ్వరరావు,కాలవ చిన్న వెంకటేశ్వరరావు,ఆవుల సతీష్,అమరోజు గోపయ్య,ఎలిశెట్టి వెంకటేశ్వరావు,తోట నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆందోళన ఉధృతం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

నిరవధిక సమ్మెలో భాగంగా 6వ రోజు ఆదివారం సమగ్ర శిక్ష ఉద్యోగులు కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. ప్రభుత్వం వెంటనే కళ్ళు తెరిచి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సినిమా హీరో అల్లు అర్జున్ కారణంగా చనిపోయిన వ్యక్తి విషయంలో స్పందించిన తీరు బాగుందని, అలాగే సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులుగా పని చేసి మరణం పొందిన వారికి ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా అందలేదని, వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో తమ డిమాండ్ ను పరిష్కరించకుంటే రానున్న రోజుల్లో ప్రజా సంఘాల మద్దతు కోరుతూ..నిరవధిక సమ్మెను ఉధృతం చేసి విద్యా వ్యవస్థని స్తంభింప చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా టీపీటీఎఫ్ రాష్ట్ర, జిల్లా నాయకులు సమ్మెకు మద్దతిస్తూ వారి సమస్యలు పరిష్కరించే వరకు తమ సంఘంలో ఉన్న ఉపాధ్యాయులను కేజీబీవీ లకి డిప్యూషన్ పంపమని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నాయకులు లింగం, వేణుగోపాల్, నళిని దేవి, భగత్, సమగ్ర శిక్ష జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి సంపత్, రాములు, శ్రీవాణి, శైలజ, మాధవి, సరోజన, కాళిదాస్, లింగం, కవిత, బన్సీలాల్, రాజు, మౌనిక, కళ్యాణ్ ఇతరులు పాల్గొన్నారు.

## తల్లి, కూతురు అదృశ్యం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



కామారెడ్డి పట్టణం, భవాని రోడ్ లో నివాసముండే చాట్ల స్వరూప, వయసు 35 సంవత్సరాలు, అను ఆమెకు గత ఆరు సంవత్సరాల కిందట వివాహం జరగగా, వారికి సంయుక్త అనే ఒక కుమార్తె కలదు. భార్యాభర్తల మధ్య గొడవ విషయంలో వేరువేరుగా ఉండటం వల్ల ఆమె కామారెడ్డిలో తల్లి తండ్రులతో కలిసి నివాసం ఉంటుంది. తేదీ 04-12-2024 నాటి రోజున ఉదయం సమయములో చాట్ల స్వరూప మరియు ఆమె తన నాలుగు సంవత్సరాల కూతురుతో కలిసి ఇంట్లో ఎవరికీ చెప్పకుండా ఎక్కడో వెళ్లిపోయిందని, ఆమె ఆచూకీ గురించి చుట్టుపక్కల మరియు తెలిసిన వారి వద్ద వెతికినా కూడా ఆమె దొరకలేదని, ఆమె తల్లి అయిన సిద్దవ్వ ఇచ్చిన దరఖాస్తు మేరకు కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ నందు మిస్సింగ్ కేసు నమోదు చేయడం జరిగింది. ఈమెకు కుడికాలు వంకరగా ఉంటుంది. ఈమె ఆచూకీ తెలిసినవారు కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ నందు తెలియపరచగలరని సంప్రదించగలరని పట్టణ సిఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

## పౌర్ణమి సందర్భంగా అన్నదాన కార్యక్రమం

**శ్రీ పరంజ్యోతి మానవ సేవ సమితి ఆధ్వర్యంలో**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

శ్రీ పరంజ్యోతి మానవ సేవా సమితి ఆధ్వర్యంలో పౌర్ణమి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రభుత్వ వైద్యశాల దగ్గర నిర్వహించడం జరిగింది. వంశాభివృద్ధి కుటుంబ సంక్షేమం కోసం ఈ అన్నదాన కార్యక్రమాన్ని గడిచిన 9 నెలలుగా జిల్లా కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని ఈ అన్న ప్రసాదాన్ని 500 మంది భక్తులు స్వీకరించడం జరిగిందని, ఈ కార్యక్రమానికి 50 మంది దాతలు ప్రతినెల 251 రూపాయలు చెల్లించడం జరుగుతుందని వారికి శ్రీ పరంజ్యోతి అమ్మ భగవానుల ఆశీస్సులు వారి కుటుంబానికి ఎల్లవేళలా ఉండాలని ప్రార్థించడం జరిగింది,ప్రతి నెల వందలాదిమందికి అన్న ప్రసాదం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని,ప్రభుత్వ వైద్యశాలకు వచ్చిన చాలామంది పేషంట్ల సహాయకులకు ఈ అన్న ప్రసాదం అందజేయడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో పాల్గొనాలనుకున్నవారు ప్రతినెల 251 రూపాయలను ఈ కార్యక్రమ సమన్వయకర్త ఎర్రం చంద్రశేఖర్ 9849601 438 కి పంపించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ పరంజ్యోతి భగవతి భగవాన్ ఆలయ సేవకులు ఎర్రం విజయ్ కుమార్,సిద్ధంశెట్టి శ్రీనివాస్,పార్షి శ్రీనివాస్, గౌరిశెట్టి నాగేశ్వర్ రావు,ఆలయ న్యాయ సలహాదారులు డాక్టర్ బాలు పాల్గొనడం జరిగింది.



## సోనియా శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సోనియా శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బలేరావు సోనియా శంకర్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు సోనియా మాట్లాడుతూ చలికాలంలో చలి విపరీతంగా పెడుతున్నందున రోడ్లపై, బస్టాండ్, రైల్వే స్టేషన్ తదితర ప్రాంతాలలో భిక్షాటన చేసుకొని జీవించేవారికి ఉండేందుకు నివాసాలు లేక రోడ్ల పక్కన, బస్టాండ్, రైల్వే స్టేషన్ తదితర ప్రాంతాలలో నిద్రిస్తారని, గత రెండు మూడు రోజుల నుంచి చలి ఎక్కువగా ఉండడంతో వారు చలికి ఇబ్బంది పడడంతో వారికి 150 దుప్పట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇందులో కొందరు వికలాంగులు, వృద్ధులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సోనియా తోపాటు ఫౌండేషన్ చైర్మన్ బలేరావు శంకర్, ముఖ్య సలహాదారు బలేరావు కరణ్, కోశాధికారి బలేరావు అర్జున్, పాల్గొన్నారు.

## కామారెడ్డి ప్రమాద బీమా చెక్కుల పంపిణీ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

బీఆర్ఎస్ ప్రమాద బీమా చెక్కులను మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ బాధిత కుటుంబాలకు అందజేశారు. కొన్ని రోజుల క్రితం మాచారెడ్డి మండలం లచ్చపేట్ కు చెందిన పార్టీ కార్యకర్తలు కైరంకొండ శివరాములు, జక్కుల రాంచంద్రం ప్రమాదవశాత్తు మరణించారు. వారి కుటుంబాలకు పార్టీ తరపున ప్రమాదబీమా చెక్కులను గంప గోవర్ధన్ చేతుల మీదుగా ఇచ్చారు. శివరాములు భార్య లక్ష్మి, రాంచంద్రం భార్య నీలవ్వకు చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో మాచారెడ్డి మాజీ జడ్పీటీసీ మినుకురి రాంరెడ్డి, నల్లవెల్లి అశోక్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల మర్కల్ నందు ఘనంగా యూనిఫామ్ డైట్ లాంచ్ ప్రోగ్రాం






కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ మర్కల్ గ్రామం నందు ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కామారెడ్డి నందు యూనిఫామ్ డైట్ లాంచ్ ప్రోగ్రామ్ చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులకు భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. మరియు విద్యార్థుల తల్లిదండ్రులు కళాశాల అందిస్తున్న ఉన్నత విద్య,వసతుల గురించి కొనియాడారు.మరియు ముఖ్య అతిథి గా ఎం. పి. డి. ఓ.సంతోష్ కుమార్ హాజరయ్యారు.విద్యార్థులు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.తదనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. సి. శోభారాణి కళాశాల గొప్పతనం గురించి, ప్రభుత్వం కల్పిస్తున్న వసతుల గురించి వివరించారు.ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్స్ ఉదయిని, శ్రావణి, అధ్యాపక బృందం, తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

# చిట్యాలలో యువతి ఆత్మహత్య

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



తాడ్వాయి మండలం చిట్యాల గ్రామంలో శనివారం రాత్రి ఓ యువతి ఆత్మహత్య చేసుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామానికి చెందిన ఏర్పుల మంజుల (26 ) అనే యువతి ఇంట్లో ఎవరు లేని సమయంలో ఆత్మహత్యకు పాల్పడ్డట్లు గ్రామస్తులు వివరించారు. యువతి కామారెడ్డి లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఏఎన్ఎం గా విధులు నిర్వహిస్తున్నారు. యువతి విధులు నిర్వహించే ఆసుపత్రిలో ఏమైనా ఇబ్బందులు ఏర్పడ్డాయా లేక ఇంట్లోనే ఏమైనా ఇబ్బందులు ఏర్పడ్డాయా ఇంకా పూర్తి వివరాలు తెలియ రావడం లేదు.



నీలగిరి వార్త:

షిర్డీ లోని కాశి అన్నపూర్ణ సత్రం సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వైశ్య కార్పొరేషన్ చేర్మెన్ కాల్వ సుజాత అక్క మరియు అధ్యక్షులు వాసు, కార్యదర్శి బచ్చు విలాస్, కాశి అన్నపూర్ణ బిల్డింగ్ సోసైటి అడ్వైసర్ పద్మ జగన్, మరియు కోవూరు జగన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సింగ్ వృత్తిలో ఉద్యోగ అవకాశాలు




నీలగిరి వార్తా ప్రతినిధి

హెల్త్ హొూమ్ కేర్ సంస్థ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత శిక్షణతో కూడిన ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు హెల్త్ హొూమ్ కేర్ సంస్థ తెలంగాణ – ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ టి. హిమాప్రియ పేర్కొన్నారు మాట్లాడుతూ హెల్త్ హొూమ్ కేర్ ఆరు నెలల పాటు ఉచిత భోజనం వసతి ఇస్తున్నామని తెలిపారు కోర్సులతోపాటు స్పోకెన్ ఇంగ్లీష్ కంప్యూటర్ స్కిల్స్ నేర్పిస్తున్నామన్నారు 18 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల లోపు వయసు గల యువతీ యువకులకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు మరిన్ని వివరాలు కొరకు ఫోన్ నెంబర్ 6309170928 సంప్రదించగలరన్నారు.

# గ్రూప్ 2 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



వరంగల్ నగరంలో కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య ఆదివారం ప్రారంభమైన గ్రూప్ 2 మొదటి, రెండవ పేపర్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.టిజిపిఎస్సి ఆధ్వర్యంలో జరుగుతున్న గ్రూప్ 2 పరీక్షల నిర్వహణను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరిశీలించారు. వరంగల్లోని రెడ్డిపాలెం ఇంఫాంట్ జీసస్ పాఠశాలలో నిర్వహిస్తున్న గ్రూప్ 2 పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు.పరీక్ష నిర్వహణ గదులను, వైద్య ఇతర సౌకర్యాలను కలెక్టర్ తనిఖీ చేశారు.పరీక్షా కేంద్రం వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు పరిశీలించారు. పరీక్ష సమయంలో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే పరీక్ష కేంద్రాలకు అనుమతించాలన్నారు. ఆదేవిధంగా టీటీడీ కళ్యాణ మంటపం పక్కన గల అదనపు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములను పరిశీలించి పరీక్ష కేంద్రాలకు తరలించే ప్రక్రియను సిబ్బందిని వివరాలను అడిగి తెలుసుకున్నారు.వరంగల్ జిల్లావ్యాప్తంగా ఆదివారం జరిగిన గ్రూప్ 2 పరీక్ష మొదటి పేపర్ కు ఉదయం 11,310 అభ్యర్థులకు గాను 5,275 మంది 46.64 శాతం హాజరు, 6,035 మంది అభ్యర్థులు గైర్హాజరు,మధ్యాహ్నం గ్రూప్ 2 రెండవ పరీక్షకు 11,310 మంది అభ్యర్థులకు గాను 5,245 మంది 46.37 శాతం అభ్యర్థులు హాజరు, 6,065 అభ్యర్థులు గైరుహాజరైనారు. కలెక్టర్ వెంట ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, పరీక్షల రీజినల్ కోఆర్డినేటర్ శ్యామ్ ప్రసాద్, కలెక్టరేట్ పర్యవేక్షకులు విశ్వప్రసాద్, పరీక్షల కేంద్ర పర్యవేక్షకులు ఉన్నారు.

# నేత్ర పర్వంగా దత్త జయంతి వేడుకలు

## వైభవంగా సుగంధ ద్రవ్యములతో అభిషేకం

## హొూమం అర్చనలు అన్న వితరణ కార్యక్రమం



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



తైలం తో పౌర్ణమి రోజు గురువు లకే గురువైన అది గురు దత్తాత్రేయ స్వామీ కీ వేలాది మంది భక్తుల దత్త నామస్మరణతో అభిషేకం నిర్వహించుకున్నారు ఆదివారం శ్రీ దత్త జయంతి సందర్భంగా ములుగు రోడ్డు లోని శ్రీ గణపతి సచ్చిదానంద వరద దత్త క్షేత్రం లో కన్నుల పండువగా దత్తాత్రేయ జయంతి పర్వదిన వేడుకలు జరిగాయి ఉత్సవ మూర్తి కీ భక్తులు తైలం అభిషేకం నిర్వహించారు దత్త హొూమం ను అర్చకులు రాపాక గోపి కృష్ణ శర్మ నిర్వహించి పూర్ణహుతి చేశారు. అనంతరం మూల మూర్తి వరద దత్తాత్రేయ స్వామీ కీ సుగంధ ద్రవ్యముల తో అభిషేకం జరిగింది స్వామీ వారికీ మహ అలంకరణ మహ మంగళ హారతులు నిర్వహించారు దాదాపు 3000 మంది భక్తులు వచ్చారు అందరికి తీర్ద ప్రసాదం వితరణ జరిగింది ఈ కార్యక్రమం లో అర్చకులు రాపాక గోపి కృష్ణ శర్మ ట్రస్ట్ సభ్యులు వైవీ వామన్ రావు %ూతీశీట% కృష్ణ ప్రసాద్, డాక్టర్ కంటెం లక్ష్మినారాయణ.. బెండల అర్జున్ రావు,చెకిలం ఏకంబరం, కేతిరెడ్డి విజేందర్ రెడ్డి, జూలూరు శ్రీనివాస్, వడ్డే రవీందర్, తోట శివకుమార్, ఓం ప్రకాష్, వడిచర్ల శ్రీనివాస్, కొక్కుల రాజేంద్ర ప్రసాద్, తో పాటు మాతృ మండలి సభ్యులు భక్తులు పాల్గొన్నారు. వరంగల్ ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ. అడిషనల్ మేజిస్ట్రేట్ తో పాటు పలువురు అధికారులు. వ్యాపారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపుల ఐక్యత వర్ధిల్లాలి: ఎంపీ రవిచంద్ర

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



ఎంపీ వద్దిరాజు మాజీ ఎంపీ హనుమంతరావు, భీమిలి ఎమ్మెల్యే గంటా, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం, నన్నపనేని,బానోతు, మాజీ ఎమ్మెల్సీ పూల, మాజీ ఛైర్మన్ వీరమల్ల తదితర ప్రముఖులతో కలిసి కేసముద్రంలో ఏం.కే.ఫంక్షన్ హాలును ప్రారంభించారు.

ప్రధాని నరేంద్రమోడీ ఓబీసీనని చెప్పుకోవడమే తప్ప ఒరగబెట్టిందేమీ లేదని,కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖను కూడా ఏర్పాటు చేయకపోవడం తీవ్ర విచారకరమని మాజీ ఎంపీ వీ.హనుమంతరావు అన్నారు.గత ప్రభుత్వాలు కులగణన ఎందుకు చేయలేదని అడుగుతున్న మోడీ, ఇప్పుడు అధికారంలో ఉన్న ఆయనే చేయొచ్చు కదా అని ప్రశ్నించారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రంలో ఏం.కే.కన్వెన్షల్ (మున్నూరుకాపు ఫంక్షన్ హాల్) హాల్ ప్రారంభోత్సవానికి వీహెచ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రాంతాలు, రాజకీయాలకు అతీతంగా మనం పరస్పర సహకారంతో ముందుకు సాగినప్పుడే అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతామని స్పష్టం చేశారు.బీసీలలోని ఇతర కులాల వారితో సఖ్యతగా మెలగడం ద్వారానే రాజ్యాధికారం సిద్ధిస్తుందన్నారు.ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఈరోజు తనకు ఎన్నో పనులు ఉన్నప్పటికీ ఎంపీ వద్దిరాజు, శాసనసభ్యులు గంగుల ఆహ్వానించడంతో ఇక్కడకు రావడం జరిగిందన్నారు మారుమూలన ఉన్న ఒక మండల కేంద్రంలో పెద్ద ఫంక్షన్ హాలు కట్టడం,ఇంత మంచి కార్యక్రమం ఏర్పాటు చేయడం, ఈ సందర్భంగా బంధువులందరిని కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు.వేర్వేరు పేర్లతో పిలువబడుతున్నా కూడా మున్నూరుకాపు,తెలగ, కాపులు, బలిజ, తూర్పు కాపులంతా ఒకటేనని.. ప్రాంతాలకు అతీతంగా మన సంఘటిత శక్తిని నిరూపించుకోవలసిన అవసరం ఉందని ఎమ్మెల్యే గంటా చెప్పారు.ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, నన్నపనేని నరేందర్,బానోతు శంకర్ నాయక్, మున్నూరు కాపు ప్రముఖులు వీ.ప్రకాష్ సీ.విఠల్,కొండా దేవయ్య, వద్దిరాజు కిషన్, సర్దార్ పుటం పురుషోత్తమ రావు,రౌతు కనకయ్య,పారా నాగేశ్వర్ రావు,దిండిగాల రాజేందర్, ఆర్జేసీ కృష్ణ,దుర్గం రవీందర్,ఆకుల గాంధీ,డాక్టర్ బీఎల్ఎన్ పటేల్,ఆకుల రజిత్,మరికల్ పోత సుధీర్ కుమార్, కొత్త సీతారాములు తదితరులు హాజరై ప్రసంగించారు.కేసముద్రం మున్నూరుకాపు సంక్షేమ సంఘానికి రౌతు కనకయ్య లక్షా పదివేల రూపాయలు విరాళంగా అందించారు మంగళవాయిద్యాలు,వేద పండితుల మంత్రోచ్ఛరణాలు హొూమం,పూజలతో ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది.మున్నూరుకాపు సంఘం కేసముద్రం శాఖ ప్రముఖులు చందా గోపి, కమటం స్వామి సింగంశెట్టి ఏకాంతం తదితరులు అతిథులకు పుష్పగుచ్ఛాలిచ్చి శాలువాలతో సత్కరించారు, జ్ఞాపికలు అందించారు.ఈ సందర్భంగా వేదికపై ప్రముఖులంతా చేయిచేయి కలిపి అభివాదం చేస్తూ మున్నూరుకాపుల ఐక్యతను చాటి చెప్పారు ఈ కార్యక్రమానికి హాజరైన వారంతా "జై మున్నూరుకాపు జైజై మున్నూరుకాపు","వర్ధిల్లాలి వర్ధిల్లాలి మున్నూరుకాపుల ఐక్యత వర్ధిల్లాలి"అంటూ పెద్ద పెట్టున నినాదాలిచ్చారు.

# అప్పులపై బీఆర్ఎస్ నాయకులు చర్చకు సిద్ధమా?

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సవాల్

## రాష్ట్రంలో కొత్తగా నాలుగు విమానాశ్రయాలు ఏర్పాటు

## విలేకరుల సమావేశంలో వెల్లడించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 15:

రాష్ట్ర ఆర్థిక, అప్పుల పరిస్థితిపై ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా తప్పుడు ప్రచారం చేస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఫైర్ అయ్యారు. ఆదివారం ఖమ్మం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

గత 10 సంవత్సరాల కాలంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన 7,11,911 కోట్ల రూపాయల అప్పులకు సంబంధించి తమ దగ్గర పక్కా లెక్కలు ఉన్నాయని తెలిపారు. నేడు తాము అప్పులు చేసినట్లుగా ఆ పార్టీ ప్రచారం చేయడం సరికాదని అన్నారు. బీఆర్ఎస్ సర్కార్ తినడానికి అప్పులు చేస్తే.. వారు చేసిన అప్పులకు వడ్డీలు కట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులు చేసిందని క్లారిటీ ఇచ్చారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రూ.54, 118 కోట్లు అప్పులు చేయగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులు, వడ్డీలకు మొత్తం 66,782 కోట్ల రూపాయలు బ్యాంకులకు కట్టామన్నారు.

**రాష్ట్రంలో నాలుగు కొత్త విమానాశ్రయాలు**

రాష్ట్రవ్యాప్తంగా పరిశ్రమల విస్తరణ కోసం ప్రజా ప్రభుత్వం కొత్తగూడెం రామగుండం ఆదిలాబాద్ వరంగల్ ప్రాంతాల్లో విమానాశ్రయాలను ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్ర అభివృద్ధి ద్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అందులో భాగంగా హైదరాబాద్ నగరంలో ఫ్యూచర్ సిటీని నిర్మాణం చేస్తున్నామన్నారు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన స్పోర్ట్స్ యూనివర్సిటీ స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరం గుండా 55 కిలోమీటర్ల మేర ప్రవహిస్తున్న మోసిని ప్రక్షాళన చేసి పునర్జీవం తీసుకువచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని వెల్లడించారు. అన్ని జిల్లాలను కలుపుతూ రీజినల్ రింగ్ రోడ్ ఏర్పాటు చేస్తాం. ఔటర్ రింగ్ రోడ్ రీజినల్ రింగ్ రోడ్ మధ్యన ఇండస్ట్రియల్, హౌసింగ్ క్లస్టర్లు ఏర్పాటు చేసి భవిష్యత్తు తరాలకు అందిస్తామన్నారు.

# 36వ డివిజన్లో హెల్త్ మెగా క్యాంప్




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఆదివారం వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 36 వ డివిజన్ లో ముక్తి పాలీ క్లినిక్ ఆధ్వర్యంలో డా : కూరపాటి రమేష్ ప్రతి ఆదివారం ఒక స్లం ఏరియా లో హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరుగుతుంది ఇట్టి కార్యక్రమం ను వరంగల్ జిల్లా మైనారిటీ నాయకులు మొహమ్మద్ అయూబ్ ప్రారంభించడం జరిగింది అయూబ్ మాట్లాడుతూ ఇలాంటి హెల్త్ క్యాంప్ లా ద్వారా బీదా వారికీ లాభం జరుగుతుంది డివిజన్ లోని ప్రజలు ఉపయోగించు కోవాలి. ఇ లాంటి మంచి కార్యక్రమం చేపట్టిన డా : కూరపాటి దంపతులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు రానున్న రోజుల్లో ఈ కార్యక్రమాన్ని ప్రతి డివిజన్ ఏర్పాటు చేయాలని డాక్టర్ కూరపాటి రమేష్ దంపతులకు విన్నవించుకున్నారు కార్యక్రమంలో చింతల్ ప్రాంతానికి చెందిన మాజీ కోఆప్షన్ నెంబర్ చాంద్ డివిజన్ అధ్యక్షులు సుయలు సీనియర్ నాయకులు తజములు గారు అంజాద్ గారు జమాదిస్లామీ అధ్యక్షులు అలీమ్ జావీద్ డా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకుడు ఎండి యాకూబ్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



ఆదివారం వరంగల్లోని జెపిఎన్ రోడ్ లో వైభవ లక్ష్మి షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి అతిధిగా విచ్చేసిన శాసనసభ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ని మర్యాద పూర్వకంగా కలిసిన 39 వ డివిజన్ కొండా వీరభిమాని ఎండి . యాకుబ్

# వివాహ కార్యక్రమాల్లో పాల్గొని అధికారులను ఆశీర్వదించిన గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి



ఆదివారం పలు వివాహ కార్యక్రమం లో పాల్గొనీ వధూవరులను ఆశీర్వదించి పుష్పగుచ్ఛం అందించారు గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.

# డిప్యూటీ సీఎంకు వీఆర్వోల సంఘం వినతిపత్రం

ఖమ్మం నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 15:



రాష్ట్రంలో వీఆర్వోలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆదివారం ఖమ్మంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు వీఆర్వోల సంఘం ఖమ్మం జిల్లా కమిటీ వినతిపత్రం అందజేసింది. సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరిక ఉపేంద్ర రావు సమస్యలను ఉప ముఖ్యమంత్రికి వివరించారు. ఈ కార్యక్రమం లో సంఘం జిల్లా నాయకులు బంక కృష్ణయ్య, షేక్ నాగుల్ మీరా, కిషోర్ కుమార్, పాయం వెంకటేశ్వర్లు, హైమత్, ఇఫ్తాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్తినేని సునీత దేవి పార్థివ దేహానికి శ్రద్ధాంజలి ఘటించిన జగిత్యాల సీనియర్ సివిల్ జడ్జ్ కంచ ప్రసాద్



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ముత్తినేని సునీత దేవి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పి0 చిన జగిత్యాల సీనియర్ సివిల్ జడ్జ్ కంచ ప్రసాద్ స్థానిక 42 వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ దామర కొండ కరుణాకర్ కొక్కొండ భాస్కర్ పరికిపండ్ల రాజేశ్వర్. చందా మనోహర్ పూలమాలవేసి వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.